08ATP27_08ATP27.qxd 20-11-2025 PM 10:58 Page 1



## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

### - వ్యాసరచన, వక్తృత్వపుపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందుచేత

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త



బహుమతులను అందజేస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి మండలంలోని మేడాపురం గ్రామీణ గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీ సెక్రెటరీ కె.విజయ, పోస్ట్మాస్టర్ పి.భువనేశ్వరి, కె.శంకర్, కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్, సచివాలయ సిబ్బంది, డ్రాయింగ్ టీచర్స్ పాల్గొన్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా స్థానిక జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనము వక్తృత్వపు, క్విజ్ కాంపిటీషన్స్ నిర్వహించి వారిలో గెలుపొందిన విద్యార్థులకు వచ్చిన అతిథుల ద్వారా 35 మంది విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి సిగిచర్ల టీచర్ నాగరాజు విద్యార్థులకు బహుమతులు డొనేట్ చేశారు. వీరికి మేడాపురం స్థానిక గ్రంథాలయ అధికారి చెన్నకేశవులు గ్రంథాలయం తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. దాతలు గ్రామ పెద్దలు సహకరిస్తే భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తామని లైబ్రేరియన్ చెన్నకేశవులు తెలిపారు.

## మానవత్వానికి చిరునామా...మంజుల ఆశ్రమం

### - అక్కున చేర్చుకున్నారు చికిత్సలు చేయించారు...ఆఖరికి ఆమె మృతి - ఐనవాళ్లు లేక...అంత్యక్రియలు సైతం చేశారు





మృతి చెందిన అనాధ మహిళ ,అంత్యక్రియలు నిర్వహిస్తున్న మంజులమ్మ

గోరంట్ల, నవంబర్ 20 ప్రభాతవార్త

ఆమె ఎవరో తెలీదు, ఎక్కడ నుంచి వచ్చిందో తెలియదు, గోరంట్ల వీధుల్లో అనాధగా పడివున్న ఆమెను పట్టణంలోని మంజుల అనాధాశ్రమం నిర్వాహకులు ఆసుపత్రికి తరలించారు, ఆపై తమ ఆశ్రమానికి తీసుకెళ్లారు, ఆఖరికి గురువారం ఆ అనాధ మహిళ తుదిశ్వాస విడిచింది. అయితే అయిన వాళ్ళు ఎవరు లేకపోవడం రాకపోవడంతో మంజుల అనాధాశ్రమం నిర్వాహకులే ఆఖరికి అంత్యక్రియలు చేసిన సంఘటన అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. గోరంట్ల పట్టణంలోని సిటిసి సినిమా థియేటర్ సమీపంలో నాలుగు రోజులుగా గుర్తు తెలియని మహిళ అనారోగ్యంతో ఉండటం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు తమకు సమాచారం తెలపడంతో ఆమెకు ఆసుపత్రిలో చికిత్స చేయించి మంజుల చారిటబుల్ ట్రస్ట్ ఆశ్రమానికి తరలించారు. గురువారం ఆ మహిళ మరణించడం జరిగింది. ఆ మహిళ అంత్యక్రియలు మంజుల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మంజుల, డాక్టర్ శ్రావణ్కుమార్ చేతుల మీదగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## మణిప్రియను సన్మానించిన... జనసేన అధ్యక్షుడు సంతోష్

గోరంట్ల, నవంబర్ 20 ప్రభాతవార్త



స్టేట్ డైరెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

లేపాక్షిలో గురువారం గోరంట్ల మండల జనసేన పార్టీ అధ్యక్షులు పార్టీ ఆధ్వర్యంలో సంతోష్‌కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లేపాక్షి మండల కేంద్రంలో గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర, రాష్ట్ర సగర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, హిందూపురం నియోజక వర్గం వీరమహిళ మణిప్రియను జనసేన మండలాధ్యక్షులు సంతోష్‌కుమార్ శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ పూల శివప్రసాద్ పాల్గొన్నారు.

## మంగళగిరి నుంచి...గోరంట్ల జనసేన నేతలకు పిలుపు

గోరంట్ల, నవంబర్ 20 ప్రభాతవార్త



పయనమైన జనసేన నేతలు

మంగళగిరిలోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి గోరంట్ల మండల జనసేన పార్టీ నాయకులకు పిలుపు రావడంతో గురువారం సాయంత్రం ఆ నాయకులు గోరంట్ల నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పెనుకొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలానికి చెందిన జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సురేష్, నియోజకవర్గ పార్టీ నాయకులు అనిల్‌కుమార్‌యాదవ్, రమేష్‌యాదవ్, పెనుకొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీదేవి, రాజు, తదితరులు తరలివెళ్లారు.

## డీలర్లువారికి ఇంటి వద్దకే రేషన్ ఖచ్చితంగా అందించాల్సిందే.....

### తూకాలలో తేడాలొస్తే చర్యలు తప్పవు

గుమ్మఘట్ట నవంబర్ 20 ప్రభాత వార్త



డీలర్ల సమావేశంలో పాల్గొన్న అధికారులు

65 సంవత్సరాలు పైబడిన వారికి, మంచానికి పరిమితమైనవారికి ఇంటి వద్దనే రేషన్ అందించాలని తహాశీల్దార్ రజాక్ వలి పేర్కొన్నారు గురువారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన డీలర్ల సమావేశంలో తహాశీల్దార్ రజాక్ వలి మాట్లాడుతూ... 65 సంవత్సరాలు పైబడిన వారికిని మంచానికే పరిమితమైన వారికి ప్రతి నెల 26వ తేదీ నుంచి 31 తేదీ లోపు ఇంటి వద్దకే డీలర్లు రేషన్ సరుకులు అందించాలని చౌక దుకాణాలకు రావలసిన అవసరం లేదని వారికి ఇంటి వద్దనే రేషన్ షాప్ దుకాణ డీలర్లు వచ్చి సరుకులు అందించాలని ప్రతి నెల వారికి సక్రమంగా ఇంటి వద్దకు వచ్చి రేషన్ సరుకులు అందజేయాలని రేషన్ కార్డు దారులు కు ప్రభుత్వం నుంచి వస్తున్నటువంటి సరుకులు సక్రమంగా అందించాలని తూకాలలో ఎటువంటి మోసాలు కు పాల్పడకుండా ప్రజలకు కరెక్ట్ గా తూకాలు వేసి ప్రజలకు సరుకులు అందించాలని లేనియెడల తగిన చర్యలు తీసుకుంటామని డీలర్ల సమావేశంలో తెలిపారు.

## అట్టహాసంగా చేనేతప్రముఖులు సంధారాఘవ జన్మదిన వేడుకలు...!

### వందలాది మంది మధ్య కేక్ కట్ చేసిసంబరాలు జరుపుకున్నవైనం రక్తదానం, ఉచితకంటివైద్యశిబిరాలు, అన్నదానం ఏర్పాటు

ధర్మవరం, నవంబరు 20 (ప్రభాతవార్త)



టీడీపీనాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్కట్ చేస్తున్న సంధారాఘవ

ధర్మవరంకు చెందిన చేనేత ప్రముఖులు,టిడిపి నాయకులు సంధారాఘవ జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు, కార్యకర్తలు, అబిమానుల మధ్య గురువారం అట్టహాసంగా జరిగాయి. స్థానిక కొత పేట సర్కిల్లో సంధారాఘవ జన్మదిన వేడుకలను టీడీపీనాయకులు, అబిమానులు వందలాది మంది మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా చౌడమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టీడీపీనాయకులు, మిత్రులుక్రేన్తో గజమాలతో సంధారాఘవ, సందారవీంద్రలను ఘనంగా సత్కరించారు. అనంతరం ఒక్కొక్కరుగా సంధారాఘవకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువ కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అక్కడే పేదలకు ఉచితకంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరంలో యువకులు రక్తదానం చేశారు.రక్తదానం చేసినయువకులను సంధారాఘవ అభినందించారు. అదేవిధంగా సంధారాఘవ రాతిదూలంపోటీలను ప్రారంబించారు. రాత్రి 7గంటలకు చక్రవర్తి థియేటర్ సమీపంలో కూడా బారీకేక్ను కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సంధారాఘవకు జన్మదిన వేడుకల తెలపడానికి వం దలాదిగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. దీంతోకొత్తపేట సర్కిల్ జనంతో కిక్కిరిసి పోయింది. విద్యార్థులు సైతం తరలివచ్చి సంధారాఘవకు పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీడీపీనాయకులు నాగూర్గస్సేన్,జింకానాగభూషణ, కొత్తపేట ఆది, జిలకరశీన, జనార్దన్,బొట్టుకిష్ణ, జింకలరాజన్న, కేశగాళ్లశీన, పూజామొబైల్సాయి, చిన్నవీరప్ప,లింగప్ప, సాయిక్రిష్ణ, కరెంటు ఆది, రావుచెరువు కుళ్లాయప్ప, ముతుకూరు బీబీ, యుగందర్, వంటరమేశ్ పాల్గొన్నారు.



సంధారాఘవను గజమాలతో సత్కరిస్తున్న టీడీపీనాయకులు, మిత్రులు

## పుస్తక పఠనంతో విజ్ఞానంతో పాటు ఉత్కృష్టమైన జీవిత సాఫల్యం సాధ్యం

### వారోత్సవ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతుల పంపిణీ



గ్రంథాలయ వారోత్సవ ముగింపు సమావేశంలో ప్రసంగిస్తున్న శ్రీ సరస్వతీ విద్యా మందిరం ప్రధానాచార్యులు కరణం తిరుమలరావు

కళ్యాణదుర్గం, నవంబర్ 20 ప్రభాతవార్త :



వారోత్సవాలలో నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేస్తున్న దృశ్యం

పుస్తక పఠనంతో విజ్ఞానంతో పాటు ఉత్కృష్టమైన జీవన విధాన సాఫల్యం సాధించవచ్చని, పుస్తకాన్ని మంచి మిత్రుడు గా ప్రేమించి పుస్తకాలలో నిక్షిప్తమైన విజ్ఞానం మనిషిని పురోగమనం వైపు నడిపిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం కళ్యాణదుర్గం పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి రఘు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రసంగీకులుగా పాల్గొన్న శ్రీ సరస్వతీ విద్యా మందిరం ప్రధానాచార్యులు కరణం తిరుమలరావు, వినియోగదారుల సంఘం అధ్యక్షులు కిషోర్ కుమార్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీనాథ్, జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగ ప్రసాద్ , తెలుగు పండితులు రాజన్న, ఉజ్వల హోం నిర్వాహకురాలు శ్యామల తదితరులు ప్రసంగిస్తూ స్వాతంత్రోద్యమ కాలంలో ప్రచార సాధనాలైన వార్తాపత్రికలు పుస్తకాలు ఉద్యమ స్ఫూర్తిని ప్రజలలో కలిగించగలిగాయని అన్నారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన కవులు పండితులు శాస్త్రవేత్తలు అభ్యుదయవాదులు పరిశీలించి పరిశోధించి రాసిన పుస్తకాలు మనిషిని విజ్ఞానం వైపు తీసుకువెళతాయని అన్నారు. అందుకే గ్రంథాలయాలను విజ్ఞాన భాండాగారాలని అభివందిస్తారని తెలిపారు. విద్యార్థి దశ నుండి పుస్తక పఠనాన్ని అలవాటుగా చేసుకుంటే విద్యారంగంలోనే కాకుండా జీవితంలో కూడా ఉన్నత స్థాయికి చేరుకోవడానికి గ్రంథాలయాలు సాధనాలుగా ఉపయోగపడ తాయన్నారు. సూపర్ కంప్యూటర్ గా ఉన్న మనిషి మేదస్సులో పుస్తకాలలోని విజ్ఞానాన్ని నిక్షిప్తం చేసుకుంటే ఆ విజ్ఞానం మంచి భావ ప్రకటన సామర్థ్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు. కళ్యాణదుర్గం పట్టణంలో స్వాతంత్రానికి పూర్వమే పొన్నూరు అయ్యంగార్ వ్యవస్థీకరించిన శాఖ గ్రంథాలయం నేటికీ కొనసాగుతూ ఉండడం ప్రశంసనీయమన్నారు. గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన క్విజ్ మ్యూజికల్ చైర్స్ ఇలాంటి క్రీడాంశాలలో విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు ఒక మంచి పుస్తకాన్ని బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది ఉమామహేశ్వరి, సౌందర్య, రఘు, బాలచంద్ర, వసంత్, రేష్మ, యమున, గంగమ్మ, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## అమరాపురం బసవన్న దేవాలయంలో లక్ష దీపోత్సవ వేడుకలు

అమరాపురం నవంబర్ 20 ప్రభాతవార్త



లక్ష దీపోత్స వేడుకల దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురంలోని పురాతన కాలంనాటి బసవన్న దేవాలయంలో గురువారం కార్తీక మాస పూజలో భాగంగా లక్ష దీపోత్స వేడుకలను గురువారం అమరాపురం వీరశైవ సేవ సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. బసవన్న విగ్రహానికి మరియు శివలింగానికి రుద్రాభిషేకం మరియు పంచామృత అభిషేకం కార్యక్రమాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సేవా సమితి అధ్యక్షుడు యర్రగుంటప్ప గారి శివకుమార్, డాక్టర్ బసవరాజు, విశ్వేశ్వర ఆరాధ్య, సర్పంచ్ వాగేష్ ,రాష్ట్ర వీర శైవ సంఘం డైరెక్టర్ బాబు, వీరశైవ మహిళా సంఘం అధ్యక్షురాలు నాగరత్నమ్మ, వీరశైవ యువ నాయకుడు హరీష్ తదితరులు పాల్గొన్నారు. వీరశైవ మాతృమూర్తులు విచ్చేసి లక్ష దీపోత్సవ వేడుకల సందర్భంగా దీపాలు వెలిగించి తమ మొక్కుబడిని తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి విశేష పూజలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆలయ అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున దేవాలయ ప్రాంగణంలో నిర్వహించారు.

## జిల్లా వ్యాప్తంగా బెల్ట్‌షాపుల నిర్వహణపై కేసులు

### -ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య

గుత్తి, నవంబర్ 20 ప్రభాతవార్త



ఎక్సైజ్ డిసి మాట్లాడుతున్న దృశ్యం

ఉమ్మడి జిల్లాలో బెల్ట్ షాపులను నివారించేందుకు తగు చర్యలు చేపట్టినట్లు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ నాగ మద్దయ్య తెలిపారు. స్థానిక ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జనవరి నుండి ఇప్పటిదాకా 1101 బెల్ట్‌షాపుల నిర్వహణపై కేసులు నమోదు చేసి 1105 మందిని అరెస్ట్ చేశామని తెలిపారు. అదేవిధంగా 2421 మీటర్ల మద్యం, 38.3 లీటర్ల బీరును స్వాధీనపరుచుకుని 7 వాహనాలు సీజ్ చేశామన్నారు. నాటుసారా నివారించేందుకు కఠిన చర్యలు చేపట్టామన్నారు. 7500 లీటర్ల నాటు సారా స్వాధీన పరుచుకుని, 128 వాహనాలను సీజ్ చేశామన్నారు. నాటు సారా తయారీకి ఉపయోగించే 195 కిలోల బెల్లాన్ని స్వాధీన పరుచుకుని, 13 వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేశామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ శ్రీరామ్, సిఐ ఉమాదేవి, ఎస్ఐ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

గుత్తి, నవంబర్ 20 ప్రభాతవార్త



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

నేటి సమాజంలో గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రవినాయక్ పేర్కొన్నారు. 58 వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా విద్యార్థులకు విజ్ఞానం పెంపొందుతుందన్నారు. అనంతరం పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ఆయన బహుమతుల ప్రదానం గావించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయఅధికారి రామాంజనేయులు, చెట్నేపల్లి గ్రంథాలయ అధికారి వెంకటేష్, హెచ్ఎం ప్రేమావతి, లెక్చరర్ గోవిందరాజులు, సలీం, సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.

## కందుల దుర్గష్‌తో...గోరంట్ల జన సైన్యం

గోరంట్ల, నవంబర్ 20 ప్రభాతవార్త



మంత్రిని కలిసిన జనసేన నాయకులు

పుట్టపర్తి సత్య సాయిబాబా శతజయంతి సందర్భంగా గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్‌ను పుట్టపర్తి పట్టణంలోని శాంతిభవన్‌లో జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటేష్. జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యుడు వెంకటేష్. మండల అధ్యక్షుడు సంతోష్. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరేష్. మండల నాయకులు రాఘవేంద్ర. రమేష్. మలసముద్రం ఉప సర్పంచు కమలాకర్‌రెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి కోసం శ్రీ లక్ష్మీనారాయణ దీక్షా యజ్ఞం

రాయదుర్గం రూరల్ నవంబర్ 20 ప్రభాతవార్త



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రామ్మూర్తి స్వామీజీ

మండల పరిధిలోని మల్లాపురం గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ విప్లమలే లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శ్రీ శ్రీ శ్రీ విశ్వమాత ఆశ్రమంలో విశ్వశాంతి యాగశాలలో శ్రీ లక్ష్మీ నారాయణస్వామి దీక్ష యజ్ఞ మహా కార్యాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆడియన్ శ్రీ స్వామి దాసన్ ఏపీ రామ్మూర్తి స్వామీజీ ప్రపంచ శాంతి కోసం ఈ దీక్ష యజ్ఞం ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఈ మహత్తర కార్యాన్ని 64 రోజులు పాటు కొనసాగుతుందని ఈ మహాతర కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఆదివారం చతు షష్టి దినే శ్రీ లక్ష్మీ నారాయణ దీక్ష యజ్ఞాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

## కుటుంబం అభివృద్ధి చెందాలంటే మహిళలదే కీలక పాత్ర

కనేకల్లు నవంబర్ 20 ప్రభాతవార్త



సహకార సంఘం చట్టం వారోత్సవాలు పాల్గొన్న మహిళలు

కుటుంబం అభివృద్ధి చెందాలంటే మహిళలదే కీలక పాత్ర ఉంటుందని సిసి తిప్పేస్వామి అన్నారు. కనేకల్ మండలం కనేకల్ మండల కేంద్రం శర్మాస్ వలి గ్రామ సంఘం పరిధిలో సహకారం చట్టం వారోత్సవాలలో భాగంగా గురువారం ఎఫ్ పి జి ఎస్ గ్రామ సంఘం సమావేశం నిర్వహించారు. సహకార సంఘం చట్టం పై మహిళలకు అవగాహన కల్పించారు.సహకార సంఘం ప్రతిజ్ఞ చేయించడం చేశారు. సీసీ తిప్పేస్వామి బిఓఏ శర్మాస్, గ్రామ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## 5 మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

### -రూ.76,110 నగదు, 7 సెల్‌ఫోన్లు, మోటర్‌సైకిల్ సీజ్

తాడిపత్రిటౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త



అదుపులోకి తీసుకున్న వారిని చూపుతున్న సిఐ

తాడిపత్రి మండలం బ్రాహ్మణపల్లి సమీపంలోని కంపచెట్లల్లో పేకాట ఆడుతున్న వారిని గురువారం అరెస్ట్ చేసినట్లు రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి పేకాట ఆడుతున్న శీలం సుంకన్న, కావేటి సంజీవులు, దేవగిరి మనోహర్‌రెడ్డి, సంపంగి సుంకన్న, కుమ్మెత ఆదినారాయణరెడ్డిలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 76,110 రూపాయల నగదుతో పాటు 7 సెల్‌ఫోన్లు, ఒక మోటర్‌సైకిల్ స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టు పోటీలకు అఖిల్ సాయి ఎంపిక

చెన్నెకొత్తపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన అఖిల్ సాయి నీ అభినందిస్తున్న హెచ్ఎం ఆనంద్ నాయక్

ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంలో బుధవారం ఆర్డిటి స్టేడియం లో అండర్ 14 వాలీబాల్ సెలక్షన్ పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా బుచ్చివారిపాలెంలో డిసెంబర్ 6,7,8న తేదీలలో జరగనున్న రాష్ట్ర స్థాయి వాలీబాల్‌పోటీలకు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులును ఉత్తమజట్టుకి ఎంపికయ్యారు వారిలో చరణ్ నాయక్ , శ్రీకాంత్, మణికంఠ, సాకేత్, బాబఫక్రుద్దీన్, అఖిల్‌సాయి, భరత్ ఈపోటీలలో న్యామద్దల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి అంగ జాల అఖిల్ సాయి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల కి ఎంపికయ్యారు ఈ సందర్భంగా, ప్రధానోపాధ్యాయులు ఆనంద్ నాయక్,పిఈటి భాస్కర్ రెడ్డి విద్యార్థిని అభినందించారు.

## కార్తీకదీపాలు మహోత్సవంలో భక్తుల ఆనందం

డి.హిరెహాళ్ నవంబరు 20 ప్రభాతవార్త



శివలింగస్వామి మఠంలో దీపాలు వెలిగిస్తున్న మహిళా భక్తులు



కార్తీకదీపాలు వెలిగిస్తున్న భక్తులు

కార్తీక మాసం అమావాస్య సందర్భంగా భక్తులు శివాలయాలు, కృష్ణ స్వామి దేవాలయాలు, గ్రామ దేవతలు అమ్మవార్ల దేవాలయాల్లో భక్తులు ఆనందోత్సవాలతో కార్తీక దీపాలు వెలిగించారు. గురువారం ఆర్థిక అమావాస్యను పురస్కరించుకొని డి.హిరెహాళ్ మండల పరిధి లోని ఆయా గ్రామాల్లో భక్తులు దేవాలయాలను దీపపు కాంతులతో అంగరంగ వైభవంగా దేదీత్యమానంగా వెలుగులను నింపి ఆనందంగా అమావాస్య కార్తిక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. మండల కేంద్రంలోని శివలింగస్వామి మఠం, శ్రీకృష్ణ దేవాలయం, హెచ్ సిద్దాపురం పరిధిలోని గావిసిద్దేశ్వర ఆలయం, ఓబులాపురం పరిధిలోని మహాలక్ష్మమ్మ ఆలయం, కాదలూరు లోని పశుపతి నాథ స్వామి ఆలయం, మురడి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీక అమావాస్య దీపోత్సవం కార్యక్రమం భక్తులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్యులు కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు, పుష్పావతి దంపతులు, మండల కన్వీనర్ మోహన్ రెడ్డి, శైలజ దంపతులు, ఆయా గ్రామాల భక్తులు దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం

యల్లనూరు, నవంబర్ 20 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఇఒ చంద్రశేఖర్

యల్లనూరు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఎస్.జయరాములు ఆధ్వర్యంలో గురువారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఇఒ-1 చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు రంగస్వామి, ఉపాధ్యాయులు రామ్మూర్తి, ధనలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఇఒ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలుగా ప్రతి విద్యార్థి గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదువుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు రంగస్వామి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చిన్నతనం నుంచి గ్రంథాలయానికి రావడం అలవాటు చేసుకుని పుస్తక పఠం అలవాటు చేసుకోవడం మంచి లక్షణమన్నారు. అలాగే పుస్తకము విలువను పుస్తకము ఆవశ్యకత గురించి తెలియచేశారు. గ్రంథాలయాధికారి ఎస్.జయరాములు మాట్లాడుతూ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖనం, ఆటల పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎస్.జయరాములు, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సుబ్బరాయసాగర్ నీటికి అంతరాయం

### -షట్టర్ గేటు డ్యామేజ్ -ప్రత్యేక నిపుణులు పరిశీలన

పుట్లూరు, నవంబర్ 20 ప్రభాతవార్త




క్రేన్ సహాయంతో షట్టర్‌ను లేపడానికి ప్రయత్నిస్తున్న అధికారులు

సుబ్బరాయసాగర్ నుండి పుట్లూరు చెరువుకు ఈ నెల 13న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ చేతుల మీదుగా నీటిని విడుదల చేశారు. కాగా కాలువల్లో పూడికతీత పనులు చేస్తున్న నేపథ్యంలో కొంత స్థాయిలో నీటిని విడుదల చేశారు. కాగా 2 రోజుల క్రితం హెచ్ఎల్‌సి అధికారులు గేట్లు ఎత్తడానికి ప్రయత్నం చేయగా షట్టర్లకు వున్న రాడ్ కట్ కావడంతో గేట్లు ఎత్తడానికి వీలుకాలేదు. కాగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు హెచ్ఎల్‌సి ఎస్ఇ సుధాకర్‌రావు, డిఈ. సూర్యనారాయణ, ఏఈ. శ్రీనివాసులు కర్ణాటక రాష్ట్రం హోస్పేట నుండి ప్రత్యేక నిపుణులను రప్పించి మరమ్మతులు చేపట్టారు. అయితే గేట్లు పూర్తిగా పైకి లేవక పోవడంతో క్రేన్, జెసిబి సహాయంతో ప్రయత్నం చేశారు. వాటితో కూడా గేట్లు తెరుచుకోక పోవడంతో రైతులు, అధికారులు నిరాశకు గురయ్యారు. ఇలాగే ఉంటే నీరంతా వృధా అయిపోయి చెరువులకు నీరు చేరడం ప్రశ్నార్థకంగా మారింది. రెండు రోజుల నుండి అధికారులు, రైతులు చేసిన శ్రమ బూడిదలో పోసిన పన్నీరు అయింది. శుక్రవారం శివమొగ్గ నుండి నిపుణులను రప్పించి గేట్లు మరమ్మతులు చేయించి నీటిని పూర్తి స్థాయిలో విడుదల చేస్తామని అధికారులు తెలియజేసారు.

## పంచాయతీ కార్యవర్గ సమావేశం వాయిదా

యాడికి, నవంబర్ 20 ప్రభాతవార్త

యాడికి మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించాల్సిన గ్రామపంచాయతీ పాలకమండలి ప్రత్యేక సమావేశం వాయిదా వేసినట్లు ఈఓఆర్‌డి శశికళ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పంచాయతీ వార్డు సభ్యులు ఇద్దరు, పంచాయతీ సిబ్బంది ముగ్గురు ఈ సమావేశానికి హాజరవడం, సర్పంచు ఇతర పాలకమండలి సభ్యులు గైర్హాజరవ్వడంతో ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు ఈఓఆర్‌డి పేర్కొన్నారు.

06ATP27_06ATP27.qxd 20-11-2025 PM 10:42 Page 1



## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

కనగానపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న గ్రంథాలయ అధికారి కేజీ నాగమణి.

మండల కేంద్రం లోని స్థానిక గ్రంథాలయం నందు గురువారం 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని మండల గ్రంథాలయ అధికారి కేజీ. నాగమణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ చినిగిన చొక్కా అయినా తొడుక్కోఒక మంచి పుస్తకం కొనుక్కో అని ఒక మంచి మాటతో పుస్తకం విలువను పుస్తకం ఆవశ్యకతను గురించి తెలుపుతూ పుస్తకము ఒక మంచి నేస్తం అని పుస్తకాలను చదివే అలవాటు చిన్నప్పటి నుంచే అలవాటు చేసుకోవాలని నేటి చరిత్ర బావి తరాలకు అందించే ఒక అద్భుతమైన రూపమే పుస్తకం అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానము అనే జ్యోతిని మనలో వెలగించి ముందుకు నడిపే సాధనమే పుస్తకమని తెలియజేశారు. విద్యార్థి ని విద్యార్థులు అందరు గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని వారికీ చూచించారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాలలో నిర్వహించిన పోటీలలో విజేతలకు ప్రముఖుల చేత బహుమతుల ప్రధానం చేయడం జరిగింది, విద్యార్థిని, విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీపీ స్కూల్ హెచ్ఎం శ్యామల, ఉపాధ్యాయులు రంగారెడ్డి, గురులక్ష్మీ, ఉమాదేవి, వసంత, బషీర్, విద్యార్థిని, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓకు ఘన సన్మానం

అగళి, నవంబర్ 20 ప్రభాతవార్త



సన్మానం చేస్తున్న దృశ్యం

అగళి మండలానికి నూతనంగా ఎంపిడిఓగా నియమితులైన గంగాధర్‌ను కరిదాసన పల్లికి చెందిన టిడిపి నాయకులు అగళి మండలం టిఎన్ఎస్ఎఫ్ ప్రెసిడెంట్ రవి, చంద్రప్ప తదితరులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు.



## ఘనంగా కరియమ్మ దేవత వేడుకలు

అగళి, నవంబర్ 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆలూడి గ్రామంలో వెలిసిన పురాత కరియమ్మదేవత వేడుకలను ఘనంగా జరిపారు. కరియమ్మమాత మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. కరియమ్మదేవత పూజలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్తిక మాసం సందర్భంగా పూజలు నిర్వహించారు. అభిషేకం, మహా మంగళహారతి అనంతరం ప్రసాద వితరణతో కార్యక్రమం పూర్తి చేశారు.

## 58వ జాతీయ గ్రంథాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం



ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సర్వేశ్వరి

రామగిరి, నవంబర్ 20 ప్రభాతవార్త

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గురువారం ముగింపు కార్యక్రమము చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సర్వేశ్వరి, కస్తూరిబా స్కూల్ ప్రిన్సిపాల్ సౌమ్యలత, జడ్పిహెచ్ఎస్ ఇన్‌చార్జి హెచ్ఎం వలీ హాజరయ్యారు. అలాగే అతిథులచే జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రార్థన నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాల గురించి సర్వేశ్వరి మాట్లాడుతూ..గ్రంథాలయాలు దేవాలయాలు అని, పుస్తక నిలయాలు అని, ప్రతి ఒక్కరూ వచ్చి గ్రంథాలయంలో పుస్తకములు చదువుకోవాలి అన్నారు. వలీ ప్రసంగిస్తూ..గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు వినిగించుకోవాలని కోరారు. గ్రంథాలయ అధికారి గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ప్రసంగం అనంతరం విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. కాంపిటీషన్‌లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేసి మిఠాయిలు పంచారు.

## నేడు సమస్యలపై వినతులు అందించండి

రొళ్ల నవంబర్ 20 ప్రభాతవార్త:



మండల కన్వీనర్ ఈరన్న

మడకశిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు రొళ్ల మండల టిడిపి కన్వీనర్ ఈరన్న, కార్యదర్శి ఉగ్రే గౌడ్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వినతులను స్వీకరించనున్నట్లు చెప్పారు. మండల ప్రజలు నేడు ఉదయం 11 గంటలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్యలపై వినతులు అందించవచ్చు అన్నారు. ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో ఆధార్ నెంబరు, ఫోన్ నెంబర్లను తప్పకుండా నమోదు చేసి వినతులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రంథాలయాలు విద్యార్థులకు విజ్ఞాన కేంద్రాలు గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు

రొళ్ల నవంబర్ 20 ప్రభాతవార్త:



విద్యార్థులకు బహుమానం అందజేస్తున్న దృశ్యం

58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిసాయి. రొళ్ల శాఖా గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వారం రోజుల పాటు జరిగినాయి. గురువారం ముగింపు సందర్భంగా ఇటీవల గ్రంథాలయ ఆధ్వర్యంలో విద్యార్థులతో నిర్వహించిన వ్యాసరచన వకృత్వ, చిత్రలేఖనం పోటీలలో, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కృష్ణ, గ్రంథాల అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ..గ్రంథాలయాలు విద్యార్థులకు విజ్ఞాన కేంద్రాలని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించు కోవాలన్నారు. పోటీ ప్రపంచంలో గ్రంథాలయాలను వినియోగించుకొని ఆయా రంగాల్లో ఎంతో మంది ఉద్యోగాలు సాధించారన్నారు. విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరూ ఖాళీ సమయాల్లో గ్రంథాలయాలను వినియోగించుకోవాలని సూచించారు. చివరలో విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంచడం జరిగినది.

## కార్యకర్తల సంక్షేమం కోసం పాటుపడే పార్టీ తెలుగుదేశం పార్టీ:మంత్రి సవిత

పరిగి నవంబర్ 20(ప్రభాత వార్త):

శ్రీ సత్య సాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం, పెదరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త డి.ఎన్. నాగరాజు ఇటీవల ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించారు. తెలుగుదేశం పార్టీ సభ్యుడిగా ఉన్న నాగరాజు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ నుండి ప్రమాద భీమా నిధిగా రూ.5 లక్షల సాయం మంజూరైంది. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి సవిత సంబంధిత పత్రాలను వ్యక్తిగతంగా నాగరాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండండి , పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మంత్రి సవిత మాట్లాడుతూ, కార్యకర్తల సంక్షేమం మరియు భద్రతే తెలుగుదేశం పార్టీ ప్రధాన ధ్యేయమని తెలిపారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చొరవతో మంజూరైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోవుల పంపిణీ పై హర్షం వ్యక్తం చేసిన బిజెపి నేతలు

పుట్టపర్తి టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త



ప్రధానికి అభివాదం చేస్తున్న పుట్టపర్తి బిజెపి నాయకులు

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జన్మదిన శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వందమంది రైతులకు గోవులను పంపిణీ చేయడంపై బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మహిళా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి సందర్భంగా రైతులకుఉచితంగా 100 గోవుల ను బహుమతిగా అందజేశారు. కార్యక్రమం అనంతరం పుట్టపర్తి బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్, జిల్లా కోశాధికారి సురేంద్రబాబు, పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక శుభాభినందనలు తెలియజేశారు.

## విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహణ

కొత్తచెరువు నవంబర్ 20 ప్రభాతవార్త

కొత్తచెరువు గ్రంథాలయం నందు 58వ గ్రంథాలయ వారోత్సవాలు లో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల ఆటలు పోటీలు ను అధికారి ఎంసీ రమేష్ నాయక్ నిర్వహించారు ఈ ఆటల పోటీలలో గెలుపొందిన 35 మంది విద్యార్థులను అభినందించి వారికి నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిల్ బాక్స్ చాలామంది బాక్సులు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో గాజుల నాగేంద్రప్రసాద్, దివ్యతేజ ఉమాశంకర్, మహమ్మద్ రిటైర్డ్ ఎండిఓ ప్రసాద్ నాయక్, తిరుమలయ్య శ్రీరాములు పాల్గొన్నారు

## శ్రీ భోగేశ్వర స్వామి ఆలయంలో ముగిసిన కార్తీక పూజలు

వజ్రకరు నవంబర్ 20 ప్రభాతవార్త



కార్తీక మాసం సందర్భంగా మండల వ్యాప్తంగాశైవ వైష్ణ ఆలయాలలో నెల రోజులపాటు జరిగిన కార్తీక పూజలుగురువారం అమావాస్యతో ముగిసాయి. ఈ మాసమంతా ఉదయాన్నే భక్తులు చన్నీటి స్నానాన్ని ఆచరించి ఆలయ పరిసర ప్రాంతాలలో దీపాలను వెలిగించి, విశేషంగా పూజలు చేశారు. కార్తీక అమావాస్య పరిష్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ భోగేశ్వర స్వామి ఆలయంలో ఉదయాన్నే రుద్ర నమక చమకాలతో అభిషేకాలతో. శివలింగానికి భస్మ, గంగ జలాభిషేకా లను నిర్వహించారు. పార్వతి అమ్మవారికి కుంకుమార్చనలను అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళా భక్తులు చేశారు. శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో కాలభైరవునికి అమావాస్య పూజలు నిర్వహించారు. శ్రీ నగరేశ్వర స్వామితో పాటు శ్రీ రామలింగేశ్వర ఆలయంలో కూడా విశేషంగా పూజలు నిర్వహించారు.

## విరుపసముద్రం శివాలయంలో కార్తీక మాస పూజలు

అమరాపురం నవంబర్ 20 ప్రభాతవార్త



మండల పరిధిలోని విరుప సముద్రం గ్రామంలోని శివాలయంలో గురువారం కార్తీక మాస పూజలో భాగంగా శివలింగానికి రుద్రాభిషేకం మరియు పంచామృత అభిషేకం కార్యక్రమాలను గ్రామ ప్రజలు మరియు దేవాలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ ,మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప, ఎంపీటీసీ నగేష్, మాజీ సర్పంచి చంద్రశేఖర్ గౌడ్, నిరంజన్ ,పంచాయతీ టిడిపి కన్వీనర్ బిఎస్ నాగరాజు, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వలస సర్పంచ్ జితేంద్ర, వైకాపా పంచాయతీ కన్వీనర్ నాగేంద్రప్ప, వైస్ సర్పంచి నవీన్ కుమార్ మను, ఈరన్న, కరియన్న ,పరమేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో కార్తీకమాసం సందర్భంగా దీపాలు వెలిగించి మొక్కుబడి తీర్చుకున్నారు. వెండి రథంపై స్వామివారి ఉత్సవమూర్తిని ఉంచి గ్రామంలో మేళతాళాలతో పాటు డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు.

## వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు తాడిమర్రి విద్యార్థిని పి.వర్షిత ఎంపిక

తాడిమర్రి నవంబర్ 20(ప్రభాత వార్త)



రాష్ట్ర స్థాయి వాలీబాల్ కు ఎంపికైన వర్షితతో ఉపాధ్యాయులు

తాడిమర్రి మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి 9 వ తరగతి చదువుతున్న పి వర్షిత రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక అయిందని ప్రధానోపాధ్యాయు రాలు అరుణ తెలియజేశారు. అంతేకాకుండా వర్షిత మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపి కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు నవంబర్ 22 నుంచి 24 వరకు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం లో జరుగుతాయని పిడి అమరాంజనేయులు, పి ఈ టి ప్రతాప్ రెడ్డి చెప్పారు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వర్షిత ను అభినందించారు.

## పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి దేవస్థానం ఈవోగా మఠం మల్లికార్జున

-ఇంచార్జ్‌గా ఉన్న జిల్లా ఏసీ లాంగ్ లీవ్‌లో వెళ్లడంతో ఉత్తర్వులు

ఉరవకొండ, నవంబర్ 20 ప్రభాతవార్త



మఠం మల్లికార్జున (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం ఇంచార్జ్ (ఎఫ్ఏసీ) కార్యనిర్వహణ అధికారిగా మఠం మల్లికార్జున నియమితులయ్యారు. ఈ మేరకు దేవాలయ కమీషనర్ ఉత్తర్వులు వెలువరించినట్లు సమాచారం. మఠం మల్లికార్జున ప్రస్తుతం గుంతకల్లు సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సాకే రమేష్‌బాబు రాజకీయ ఒత్తిడులతో కొని ్న నెలల క్రితం దీర్ఘకాలిక సెలవు పెట్టిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషన్ సి.ఎన్.తిరుమలరెడ్డి (కర్నూల్ డిప్యూటీ కమీషనర్ కార్యాలయంలో సూపరిండెంట్) పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు. ఈక్రమంలోనే ఆయనపై కూడా ఒత్తిడులు, పనిభారం అధికంకావడంతో ఆయన రెండు నెలలపాటు దీర్ఘ కాలి క సెలవు పెట్టడంతో మఠం మల్లికార్జును ఇంచార్జ్ (ఎఫ్ఏసీ) కార్యనిర్వహణ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువరించినట్లు సమాచారం.

## సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు జెడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు

-ఎం.హిమజ, జి.అఫ్సానను అభినందించిన హెచ్ఎం, పీడీ

ఉరవకొండ, నవంబర్ 20 ప్రభాతవార్త



ఎం.హిమజ, జి.అఫ్సాన

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థినులు ఎం.హిమజ సాఫ్ట్‌బాల్, జి.అఫ్సాన బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.అనితకుమారి, ఫిజికల్ డైరెక్టర్ ఎస్.రుక్మిణి గురువారం తెలిపారు. ఇరువురు విద్యార్థినులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బుధవారం ఆర్డీటీ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. త్వరలో రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు పులివెందులలో, బేస్‌బాల్ పోటీలు మదనపల్లిలో జరుగనుండగా అందులో వీరుపాల్గొంటున్నారన్నారు. అక్కడకూడా మంచిప్రతిభ కనబర్చాలని ఆకాంక్షిస్తూ ఇరువురు విద్యార్థినులను ఈ సందర్భంగా అభినందించారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టు పోటీలకు అఖిల్ సాయి ఎంపిక

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త



అఖిల్ సాయిని అభినందిస్తున్న హెచ్ఎం

ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రం లో బుధవారం ఆర్డిటి స్టేడియంలో అండర్-14 వాలీబాల్ సెలక్షన్ పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా బుచ్చి వారి పాలెంలో డిసెంబర్ 6, 7, 8న తేదీలలో జరగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ను ఉత్తమ జట్టు కి ఎంపికయ్యారు వారిలో చరణ్‌నాయక్, శ్రీకాంత్, మణికంఠ, సాకేత్, బాబ ఫక్రుద్దీన్, అఖిల్ సాయి, భరత్ ఈ పోటీలలో న్యామద్దల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి అంగజాల అఖిల్‌సాయి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆనంద్ నాయక్, పిఈటి భాస్కర్ రెడ్డి విద్యార్థిని అభినందించారు.

## 7వ వార్డులో కోటి సంతకాల సేకరణ

గుంతకల్లు, నవంబర్ 20 ప్రభాతవార్త



సంతకాల సేకరణ కాపీలను చూపుతున్న దృశ్యం

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైఎస్ఆర్‌సిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణల కార్యక్రమంలో భాగంగా గురువారం పాత గుంతకల్లు 7వ వార్డులో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా మున్సిపల్ విభాగ అధ్యక్షులు సుంకప్ప ఆధ్వర్యంలో ప్రజల నుండి సంతకాలు సేకరించారు.

## బేస్‌బాల్‌లో స్టేట్ లెవెల్‌కు ఆ ఇద్దరు విద్యార్థులు

- ప్రతిభ కనపరిచిన పాలసముద్రం స్టూడెంట్స్



పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

గోరంట్ల, నవంబర్ 20 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలసముద్రంలో చదువుతున్న విద్యార్థులు జిల్లా ఆర్డీటి స్టేడియంలో జరుగుతున్న ఎస్‌జిఎఫ్ బేస్‌బాల్ సెలక్షన్‌లో అండర్-14 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఇద్దరు ఎంపికయ్యారు. 8వ తరగతి చదువుతున్న లిఖిత, చైతన్యకుమార్‌రెడ్డిలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజులుయాదవ్ వీరిని అభినందించారు. వీరితో పాటు ఫిజికల్ డైరెక్టర్లు బసెట్టి ప్రమద, బోయ గంగారాజులను కూడా అభినందించారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ వీరిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. వీరు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. అంతేకాకుండా రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిస్తే వీరికి స్పోర్ట్స్ కోటాలో విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వర్తిస్తాయని కాబట్టి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు.

## ఈ నెల 22న పుస్తకావిష్కరణ సభ

కంబదూరు, నవంబర్ 20, ప్రభాత వార్త

కంబదూరు మండలం తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 22న గ్రామ సేవా మందిర చరిత్ర, పుస్తకావిష్కరణ సభను నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి ప్రకటనలో తెలిపారు. పూర్వ విద్యార్థుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతున్నట్లు పాఠశాల సిబ్బంది తెలియజేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసినట్లు వారు వెల్లడించారు. కావున ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ,పూర్వ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని పాఠశాల సిబ్బంది కోరారు.

## పరిగి మండలంలో సిఎస్ఆర్ నిధులతో తాగునీటి ప్లాంట్లు



శుద్ధ జల నీటి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సవిత

పరిగి నవంబర్ 20 (ప్రభాతవార్త):

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండల పరిధిలో రియల్ ఎస్టేట్ బుల్ వారు సిఎస్ఆర్ నిధులతో పలు గ్రామాల్లో శుద్ధ తాగునీటి ప్లాంట్లను ఏర్పాటు చేశారు. బిందు నగర్, ముళ్లమోతుకపల్లి, కోనాపురం, నేతులపల్లి, పరిగి, మోద, కొత్తపల్లి గ్రామాల్లో స్థానిక ప్రజల కోసం ఆధునిక శుద్ధజల వసతులు కల్పించారు. ఈ సందర్భంగా బిందు నగర్‌లో నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు సవిత ప్రారంభించారు .సవితమ్మ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రైవేట్ సంస్థలు సిఎస్ఆర్ నిధులతో ముందుకొస్తుండటం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పథకాలను మరిన్ని గ్రామాలకు విస్తరించేందుకు ప్రభుత్వ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. తదనంతరం పెద్దిరెడ్డిపల్లి లో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి ఇంటిలో తేనేటి విందులో పాల్గొన్న మంత్రి సవి తఈ కార్యక్రమంలో ఎస్టేట్ బుల్ మేనేజర్ జగదీష్ , మండల కూటమి నాయకులు, ప్రవీణ్ రెడ్డి అడివన్న పంచాయతీ కన్వీనర్ గంగాధర్ మండల కన్వీనర్ గోవిందరెడ్డి బీచ్ గాని పల్లి బాలాజీ కార్యకర్తలు, మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పుస్తకాలు మనకు నేస్తాలు... స్నేహం పెంచుకుందాం

- గోరంట్లలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు

గోరంట్ల, నవంబర్ 20 ప్రభాతవార్త



పుస్తకాలు పంపిణీ చేస్తున్న గ్రంథాలయ అధికారి

స్థానిక గోరంట్ల శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం గ్రంథాలయ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయఅభివృద్ధి కమిటీ అధ్యక్షులు అన్నపూర్ణ ఆదినారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో భాగంగా ఒక గంట సేపు గ్రంథాలయాన్ని సందర్శించి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు రిటైర్డ్ ఎంఈఓ శ్రీరాములు మాట్లాడుతూ చినిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కో అని తెలియజేస్తూ పుస్తకం యొక్క విలువను ఆవశ్యకత గురించి తెలిపారు. రిటైర్డ్ ఎంఈఓ జయచంద్రరెడ్డి మాట్లాడుతూ పుస్తకాలు మనకు నేస్తాల వంటివి పుస్తక పఠనం వల్ల ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవడానికి దోహదపడతాయని తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీల్లో గెలుపొందిన 27 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీదేవి, కార్యదర్శి శ్రీనివాస్‌గుప్త, సంయుక్త కార్యదర్శి రమేష్‌బాబు, కార్యవర్గ సభ్యులు నరహరిమూర్తి, వెంకటరమణ, బాబయ్య, లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు సుకన్య, ఆదినారాయణ, ఫైరోజ్‌అహ్మద్, విద్యార్థినీ. విద్యార్థులు. గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.



ముగింపు సమావేశంలో విద్యార్థులు

## ప్రతి ఏడాది సీఎం పుట్టినరోజు క్రికెట్ టోర్నీ నిర్వహిస్తాం...!



విన్నర్ జట్టుకు బహుమతి అందజేస్తున్న సంధారాఘవ,టీడీపీనాయకులు

ధర్మవరం, నవంబరు 20 (ప్రభాతవార్త)

ప్రతి ఏడాది సీఎం చంద్రబాబునాయుడు పుట్టిన రోజు క్రికెట్ టోర్నీని నిర్వహిస్తామని చేనేత ప్రముఖులు, టీడీపీనాయకులు సంధారాఘవ తెలిపారు. సంధారాఘవ జన్మదినం సందర్భంగా గురువారం ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో క్రికెట్ టోర్నీ నిర్వహించారు. యోగా 11జట్టు, గొట్లూరువాల్మీకి జట్టు తలపడగా ఇందులో యోగా 11 జట్టు విజయ సాదించింది. విన్నరాట్టుకు రూ.10వేలు, రన్నర్గా రూ.ల్యుసంధారాఘవ అం దజేశారు. అనంతరంసంధారాఘవ మాట్లాడుతూ.. క్రీడల ప్రాముఖ్యత జట్ట సహకారం గురించి వివరించారు. ప్రతి ఏడాది సీఎం పుట్టినరోజు సందర్భంగా క్రికెట్ టోర్నీ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు మాంగల్యాశిల్క్ జింకాపురుషోత్తం, కొత్తపేట ఆది,గుడిపాటి చంద్రశేఖర్, ఉరవకొండ విశ్వనాథ్, సంధారవీంద్ర, పూజారిజనార్దన్, చందు. సాయి, శీన, భరత్ కుమార్, సాయిఅన్నం. పాల్గొన్నారు.

## శతాబ్ద వృద్ధురాలు మృతి

రాయదుర్గం రూరల్ నవంబర్ 20 ప్రభాతవార్త



లీలావతమ్మ (103)ఫైల్ ఫోటో

మండలంలోని రాయంపల్లి గ్రామానికి చెందిన లీలావతమ్మ(103) వయోభారంతో గురువారం హైదరాబాద్ లో ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని రాయంపల్లి గ్రామం చెందిన ఎన్ సి శేషాద్రి లీలావతమ్మ గత కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండేది అన్నారు. హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఎన్ సీ శేషాద్రి 1969 నుంచి 73 వరకు రాయదుర్గం ఎమ్మెల్యేగా పనిచేశారన్నారు. మృతురాలి కి ముగ్గురు కుమారులు ముగ్గురు కూతుళ్ల ఉన్నట్లు తెలిపారు.

09ATP27_09ATP27.qxd 20-11-2025 PM 10:44 Page 1



## రోడ్డుకు ఇరువైపులా చెట్లు.. ఈ ప్రమాదానికి హేతువు

అగళి, నవంబర్ 20 ప్రభాతవార్త



రోడ్డుకు ఇరువైపులా ఏపుగా చెట్లు పెరిగిన దృశ్యం

మండల కేంద్రమైన అగళి శంకరేశ్వర స్వామి దేవాలయం నుంచి రత్నగిరి, కోడిపల్లికి పోయే రోడ్డు చాలా అధ్వానంగా ఉంది. రోడ్డుకు ఇరువైపులా ముళ్లచెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడం మూలంగా వాహన చోదకులు ఆ దారిలో వెళ్తుంటే ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆదర్శ పాఠశాల, కెజిబివి పాఠశాల పూర్తి అయిన తర్వాత ఆ రోడ్డులోనే విద్యార్థులు కాలి నడకన ఇళ్లకు చేరుతారు. ముళ్ల చెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడం మూలంగా ముందుకు పోవడానికి రోడ్డు కానరావడం లేదు. ఆ రోడ్డులో ఒక వాహనం వెళ్తే మరో వాహనం అటు నుంచి రావడానికి చాలా ఇబ్బంది కర పరిస్థితి, అటు నుంచి వచ్చే ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇటు నుంచి పోయే వారికి కానరావు. విద్యార్థులు పాఠశాల వదిలినప్పుడు బిక్కుబిక్కుమంటూ నడిచి వస్తున్నారు. కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకుని రోడ్డుకు ఇరువైపులా ఉండే ముళ్ల చెట్లను తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రైతులకు 80శాతం సబ్సిడితో ఉలవలు పంపిణీ

అగళి, నవంబర్ 20 ప్రభాతవార్త



ఉలవలను పంపిణీ చేస్తున్న జడ్పిటిసి తదితరులు

ఇది రైతుల ప్రభుత్వం అని రైతుల శ్రేయస్సు కోసం పని చేస్తుందని జడ్పిటిసి ఉమేష్ అన్నారు. నిన్నటి రోజు అన్న దాత సుఖీభవ, పిఎం కిసాన్ కింద ఒక్కొ రైతుకు ఖాతాల్లో జమా చేశారని తెలిపారు. ఎరువులు, మందులు 90శాతం సబ్సిడితో డ్రిప్ పరికరాలు, రైతులకు పనిముట్లు ఇలా రైతుల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం పరితపిస్తోందన్నారు. ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు గురువారం అగళి వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులకు 80 శాతం రాయితీతో ఉలవలను పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమాన్ని జడ్పిటిసి ఉమేష్ ప్రారంభించారు. అగళి మండలానికి 250 క్వింటాళ్ల ఉలవలను సరఫరా చేశారని అన్ని రైతు సేవా కేంద్రాలలో కూడా ఉలవలను పంపిణీ చేయడానికి ఉలవలను సిద్ధంగా ఉంచినట్లు ఏఓ నాగరాజు తెలిపారు. 10కెజిల బస్తా పూర్తి ధర 560 కాగా 80శాతం సబ్సిడితోనూ (448) సబ్సిడిపోను రైతు వాటా కింద 20 శాతం డబ్బులు చెల్లించాలి, అనగా 10 కెజిల బస్తాకు 112 చెల్లించి వీటిని తీసుకోవాలని తెలిపారు. ఉలవల పంట పప్పుధాన్యాలకు సంబంధించి కాబట్టి దీనిని వేయడం మూలంగా నేలలో నత్రజని శాతం పెరుగుతుందని, అదే విధంగా నేలలో ఉండే వివిధ రకాల పోషకాలు కూడా మొక్కలకు లబ్యమయ్యే అవకాశం పెరిగి నేల సారం కూడా పెరుగుతుంది కాబట్టి అవసరమైన రైతులు మాత్రమే ఈ ఉలవలను తీసుకుని పంట సాగు చేయాలని వారు తెలిపారు. రబి సీజన్‌లో పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా విత్తనాలు తీసుకుని వేయకపోతే ప్రభుత్వం నుంచి వచ్చేటువంటి పథకాలకి అనర్హులయ్యే అవకాశం ఉంది కాబట్టి నిజంగా అవసరమైన రైతులు మాత్రమే తీసుకుని పంటలు వేసి నేలను సారవంతం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, మండల కన్వీనర్ తిప్పేస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శివరాములు, ఆయకట్టు సంఘం అధ్యక్షులు మల్లిక, రవి, భూతరాజు, మల్లికార్జున, ఏఈఓ శివ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

బ్రహ్మసముద్రం నవంబర్ 20 ప్రభాతవార్త



గ్రంథాలయాల వారోత్సవం ముగింపు దృశ్యం

మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో నవంబర్ 14 నుండి 20 తేది వరకు గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ముగింపు సమావేశాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు హనుమంత రెడ్డి అధ్యక్షతన జరిగాయి. వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయాలు పుస్తక భాండాగారాలని వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని తలవంచి పుస్తకాన్ని చదివితే నిన్ను తలెత్తుకునేలా చేస్తుందని విద్యార్థులకు ఉపదేశించారు. గ్రంథాలయ అధికారి ఎర్రి స్వామి మాట్లాడుతూ మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఉపయోగించుకావాలని సభ్యత్వ కార్డులు పొంది పుస్తకాలు చదవాలని సూచించారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన , వక్తృత్వ, చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులచే బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు హనుమంత రెడ్డి, ఉపాధ్యాయులు ధనుంజయ రెడ్డి, వెంకటనారాయణ, విశ్వనాథ, మరియు గ్రంథాలయ సిబ్బంది బసవరాజు మరియు విద్యార్థి విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం

కనేకల్లు నవంబర్ 20 ప్రభాతవార్త



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

కనేకల్లు గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గత మూడు రోజుల నుండి విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించగా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు గురువారం గ్రంథాలయ అధికారి మల్లికార్జున చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి స్థానిక జెడ్.పి.హెచ్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రావు ఎలిమెంట్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగనాథ్ ఉపాధ్యాయులు సూర్యకాంతం రెడ్డి ఇనాయతుళ్ళ రమేష్ వాని వసుందర చేతుల మీదుగా భగవంతుడు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మల్లికార్జున మాట్లాడుతూ గ్రంథాలయము అంటే విజ్ఞానాన్ని అందించే ఆలయము అని, ప్రతివాక్కరు గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని విజ్ఞానవంతులు కావాలని తెలియజేసారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, చిత్రాలేఖనం, ఆటల పోటీలు మొదలగువాటిలో అత్యున్నత ప్రతిభకనబరిచి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకి బహుమతి ప్రధానం గావించడం జరిగినది. అనంతరం గ్రంథాలయధికారి డి. మల్లికార్జున ఆసక్తితో పాల్గొన్న విద్యార్థులను అలాగే సహకరించిన పాఠశాల సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి. హెచ్. స్కూల్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రావు, ఎలిమెంట్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగనాథ్ ఉపాధ్యాయయులు సూర్యకాంతం రెడ్డి ఇనాయతుళ్ళ రమేష్ గారు, శ్రీమతి వాని, శ్రీమతి వసుందర, జెడ్. పి. హెచ్. బాలికల పాఠశాల ఉపాధ్యాయులు గ్రంథాలయధికారి డి.మల్లికార్జున, ఓబులేశు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## అగ్రహారం నుండి మడకశిరకు బస్సు సౌకర్యం కల్పించండి

అమరాపురం నవంబర్ 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని వి అగ్రహారం గ్రామం, వలస, తమ్మడేపల్లి, గౌడనకుంట, నాగోనపల్లి, దేవగానపల్లి గ్రామాల ప్రజలు మరియు పాఠశాల,కళాశాలలకు వెళ్లే విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం మరియు సాయంత్రం వేళల్లో మడకశిర వెళ్ళుటకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ఏడు గంటల తర్వాత అమరాపురం,మడకశిరకు గానీ వెళ్ళుటకు బస్సు సౌకర్యాలు లేకుండా నానా ఇబ్బందులు పడుతున్నట్లు ఆర్టిసి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రాంత ప్రజల విన్నపాన్ని స్వీకరించి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలుకోరుచున్నారు. ప్రతినిత్యం ఈ ప్రాంతం నుండి పాఠశాలలకు మరియు కళాశాలలకు వెళ్లేందుకు విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక తీవ ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థులు తల్లిదండ్రులు తమ్మడేపల్లి హనుమంతరాయ, నాగోనపల్లి జయప్ప తదితరులు పేర్కొన్నారు. మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ప్రత్యేక చొరవ తీసుకొని బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు విన్నవించారు

## హేమావతి సిద్దేశ్వర స్వామి సన్నిధిలో కార్తీక మాస పూజలు

అమరాపురం నవంబర్ 21 ప్రభాతవార్త



సిద్దేశ్వరస్వామికి కార్తీక మాస పూజలు దృశ్యం

హేమావతి హేంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయంలో గురువారం కార్తీక మాస పూజలో భాగంగా సిద్దేశ్వర స్వామివారికి రుద్రాభిషేకం మరియు పంచామృత అభిషేకం కార్యక్రమాలను కెంకెర గ్రామానికి చెందిన బంగారిహనుమంతరాయుడు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో కార్తీకమాసం సందర్భంగా దీపాలు వెలిగించి మొక్కుబడి తీర్చుకున్నారు. స్వామివారి తీర్థ ప్రసాదాన్ని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మనోహర్ ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు. శ్రీ సిద్దేశ్వర స్వామి దాసోహం కేంద్రం నందు విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఇష్టానుసారంగా అంగన్వాడి సెంటర్లు నిర్వహణ

కనేకల్లు నవంబర్ 20 ప్రభాతవార్త



మాల్యంలో రెండు గంటలకే అంగన్వాడి సెంటర్లుకు బీగాలు

కనేకల్లు మండల పరిధిలోని మాల్యం గ్రామంలో అంగన్వాడి కేంద్రాలు ఒకటి రెండు సెంటర్లు మధ్యాహ్నం గంటలకే మూతపడ్డాయి అంగన్వాడి కేంద్రం మూడు నందు పిల్లలు లేరు ఆయ ఒక్కరే ఉన్నారు. అంగన్వాడి సెంటర్లు తీస్తున్నారా లేదా పిల్లలు వస్తున్నారా లేదా అటెండ్స్ సరిగా ఉన్నాయా లేదా అనిచూడాల్సిన సూపర్వైజరింగ్ అధికారులు నిర్లక్ష్య ధోరణి వలనే మండలంలో ఇస్తాను సారంగా సెంటర్లు వేలాపాలలు పాటించకుండా తలపలకు బీగాలు వేస్తూ మూతపడుతున్నాయి అని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మండలంలోని అంగనవాడి సెంటర్లను కనీసం వారానికి ఒకసారి అయినా పర్యవేక్షించి సక్రమంగా నడిచే విధంగా చూడాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గ్రంథాలయాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

-ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప, లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు -ముగింపు వేడుకల్లో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేత

ఉరవకొండ, నవంబర్ 20 ప్రభాతవార్త



పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి హెచ్. ఈశ్వరప్ప, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి.లక్ష్మినారాయణ, కార్యదర్శి కె.వేదమూర్తి, జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం మంజుల పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం శాఖా గ్రంథాలయ అధికారి వై.ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసంగా జరుగగా వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారోత్సవాల సందర్భంగా వివిధ విభాగాలు, అంశాల్లో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు తెలియని ఎన్నో విషయాలను తెలుసుకొని మరిపక్వత చెందడానికి దోహద పడుతాయన్నారు. ఇక్కడ అన్నిరకాల పుస్తకాలు, ముఖ్యంగా విద్యార్థులకు ఉపయోగపడే వివిధ పోటీ పరీక్షల మెటీరియల్ అందుబాటులో ఉంటుందని వినియోగించుకొని భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలన్నారు. గ్రంథాలయ అధికారి వై.ప్రతాపరెడ్డి మాట్లాడుతూ వారం రోజులపాటు వారోత్సవాలు ఎంతో అట్టహాసంగా జరిగాయంటూ ఇందుకు సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంది పంటను పరిశీలించిన గుంటూరు శాస్త్రవేత్తల బృందం

-దిగుబడిని పెంచే రకాలపై విస్తృత పరిశోధనల్లో భాగంగా పర్యటన

ఉరవకొండ, నవంబర్ 20 ప్రభాతవార్త



కంది పంటను పరిశీలిస్తున్న గుంటూరు శాస్త్రవేత్తల బృందం



పప్పుశెనగ పంటను పరిశీలిస్తున్న దృశ్యం

వ్యవసాయశాఖ ఉరవకొండ డివిజన్‌లోని ఉరవకొండ, విడపనకల్లు ప్రాంతాల్లో సాగులోవున్న కంది పంటను గురువారం గుంటూరు లామ్‌ఫామ్ శాస్త్రవేత్తల బృందం పరిశీలించింది. అనంతపురం వ్యవసాయ పరిశోధన స్థానం (రేకులకుంట) ప్రధాన శాస్త్రవేత్త డా॥విజయశంకర్ బాబు, డా॥నరసింహులు, డా॥వసుంధర, డా॥మల్లేశ్వరి, డా॥కిశోర్ ఆధ్వర్యంలో గుంటూరు లామ్‌ఫామ్ శాస్త్రవేత్తలు డా॥మోహన్‌రెడ్డి, (ప్రిన్సిపుల్ సైంటిస్టు), డా॥శివారెడ్డి (ప్లాంట్ బ్రీడర్)లు స్థానిక వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణతో కలిసి పంటను పరిశీలించారు. సాగులోవున్న కంది రకాల్లో దిగుబడిని పెంచే రకాలపై విస్తృత పరిశోధనలు చేసి మంచి రకాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికిగాను తాము క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని శాస్త్రవేత్తల బృందం తెలిపింది. తమ పరిశోధనల ద్వారా రాయలసీమ ప్రాంతంలో అపరాల అభివృద్ధి, సాగు పెరగాలన్నదే ఉద్దేశమన్నారు. ఈక్రమంలోనే వారు పప్పుశెనగ పంటను పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానం పెంచుకోవడానికి గ్రంథాలయాలు ఎంతో ఉపయోగం

-గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఎంఈవో హెచ్.ఈశ్వరప్ప

ఉరవకొండ, నవంబర్ 20 ప్రభాతవార్త



పుస్తకాలను పరిశీలిస్తున్న గురుకులం ప్రిన్సిపాల్, సిబ్బంది



తాము తయారు చేసిన వస్తువులను ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

విజ్ఞానం పెంచుకోవడానికి గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడుతాయని విద్యార్థులు వాటిని వినియోగించుకొని రాణించాలని మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప అన్నారు. పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహంలో గురువారం గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలు గ్రంథాలయ అధికారిణి ఎం.కుళ్లాయమ్మ ఆధ్వర్యంలో జరుగగా ఆయనతోపాటు గురుకులం ప్రిన్సిపాల్ ఆర్.కె.ఎల్.జ్ఞానప్రసూన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారం రోజులపాటు జరిగిన వారోత్సవాల్లో విద్యార్థినులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీల్లో విజేతలను ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పుస్తక ప్రదర్శన, విద్యార్థినులు తయారు చేసిన వస్తువుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

## 22న గ్రామీణ ఉపాధిహామీ పథకం గ్రామసభలు

-మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్

ఉరవకొండ, నవంబర్ 20 ప్రభాతవార్త

పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ఈనెల 22వ తేదీన మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధిహామీ పథకానికి సంబంధించి ప్రజలకు అవసరమయ్యే సేవలను గ్రామస్థాయిలోనే అందించడానికిగాను గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ప్రోగ్రాం ఆఫీసర్, ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ తెలిపారు. ఈ మేరక గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామ సభల్లో కొత్తగా జాబ్‌కార్డులు, ఉపాధి శ్రామికుల పనికొరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఇటీవల నిర్వహించిన ఉపాధి గ్రామీకుల ఈ-కేవైసీలో సమస్యలతో రద్దు/తొలగించిన జాబ్ కార్డులు మళ్లీ పరిశీలించి అర్హులైతే పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉపాధిహామీ శ్రామికులు గ్రామ సభల్లో పాల్గొన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కార్తీక అమావాస్య సందర్బంగా గవి సిద్దేశ్వరుడికి ప్రత్యేక పూజలు

-రూ.10వేలు విలువైన నాగాభరాన్ని బహుకరించిన ఉపాధ్యాయుడు వెంకటస్వామి

ఉరవకొండ, నవంబర్ 20 ప్రభాతవార్త



కార్తీక అమావాస్య సందర్భంగా గవిసిద్దేశ్వరస్వామికు పూజలు నిర్వహిస్తున్న దాత కుటుంబ సభ్యులు



గవి సిద్దేశ్వరస్వామికు అలంకరించిన పంచలోహ నాగాభరణం

పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానంలో వెలసిన గవి సిద్దేశ్వరస్వామికు స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం కార్తీక అమావాస్య సందర్భంగా గురువారం విశేష పూజలు కొనసాగాయి. అర్చకుడు విరుపాక్షి స్వామి ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు వెంకటస్వామి కుటుంబం స్వామివారికి 10వేల రూపాయలతో చేయించిన పంచలోహ నాగాభరణాన్ని బహుకరించారని అర్చకుడు తెలిపారు. నూతన నాగాభరణాన్ని స్వామివారికి అలంకరించి బిల్వార్చనాది పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. భక్తులు పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకోగా వారికి తీర్థ ప్రసాదాలు అందించారు.

## పక్కా గృహాల మంజూరు కోసం సచివాలయాల్లో నమోదు చేసుకోండి

-ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్

ఉరవకొండ, నవంబర్ 20 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్

ఉరవకొండ పట్టణంలోని ఇల్లులేని ప్రజలు ఈనెలాఖరులోగా వార్డు సచివాలయాల్లో పక్కా గృహాల మంజూరు కోసం నమోదు చేసుకోవాలని మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ పట్టణంలోని 5 సచివాలయాల పరిధిలో స్వంత స్థలం ఉండి ఇల్లులేని వారు పక్కా గృహాల మంజూరుకై సదరు ఇంటి స్థలం పట్టా, ఆధార్ కార్డు తీసుకెళ్లి సచివాలయంలో నమోదు చేయించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

**ఆన్‌లైన్ ద్వారా మాత్రమే ఇంటి పన్నులు చెల్లించాలి:**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2025-26 సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్నులను ప్రజలు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్ తెలిపారు. స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్ లేదా బిల్ కలెక్టర్ లేదా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇంటి పన్నులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఇంటి పన్ను చెల్లించగానే మీ మొబైల్ నంబర్‌కు రసీదు సంబంధించిన బిల్లు మెసేజ్ వస్తుందన్నారు. సదరు మెసేజ్ లింక్ ఓపెన్ చేస్తే రసీదు డౌన్‌లోడ్ అవుతుందని వివరించారు. ఈ విషయమై మైకుల పట్టణంలో విస్తృతంగా ప్రచారం చేయిస్తున్నామని కార్యదర్శి తెలిపారు.

## సికేపల్లి కస్తూరిబా పాఠశాలలో అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు





బాలల హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యాలు

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త

పుట్టపర్తి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ప్రమీల ఆదేశాలతో సిడిపిఓ కవిత సూచనల మేరకు సికేపల్లి ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రశాంతి ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ శివలత అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు గురువారం కస్తూరిబా గురుకుల, ఆదర్శ పాఠశాలలో పిల్లలకి బాలల హక్కులు 18 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న ప్రతి బాల బాలికలకు వర్తించే ప్రాథమిక మానవ హక్కులు గురించి జిల్లా కౌన్సిలర్ శివలత వివరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శివలతో మాట్లాడుతూ..ఈ హక్కులు బాలికల శ్రేయస్సు, అభివృద్ధి అలాగే రక్షణను నిర్ధారిస్తాయి అన్నారు. ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ఒడంబడిక ప్రకారం ఈ హక్కులను నాలుగు ప్రధాన వర్గాలుగా విభజించడం జరిగిందన్నారు. నాణ్యమైన పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రమైన నీరు మంచి వాతావరణంతో సహా గౌరవప్రదమైన జీవితానికి అవసరమైన కనీస అవసరాలను పొందే హక్కు ఉంటుందన్నారు. 18 సంవత్సరాలు పైబడిన బాల బాలికలు జీవితాన్ని ప్రభావితం చేసే నిర్ణయాలలో వారి అభిప్రాయాలను స్వేచ్ఛగా తెలియజేసే, పాల్గొనే హక్కుల గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎం.ఓ ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ స్వర్ణలత, కస్తూర్బా ఎస్ఓ సువర్ణ, అంగన్వాడి కార్యకర్త కమలమ్మ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన 58వ గ్రంథాలయ వారోత్సవాలు

బెలుగుప్ప, నవంబర్ 20 ప్రభాతవార్త



బహుమతులు పంపిణీ చేస్తున్న అధికారులు

బెలుగుప్ప మండల కేంద్రంలో గ్రంథా లయంలో 58వ గ్రంథాలయ వారోత్స వాలను ఘనంగా ముగించారు. ముఖ్య అతిథులుగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మిపతి, నాగార్జున రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రంథాలయం దేవాలయం లాంటిదని, ఈ నెల 14 నుంచి 20వ తేది వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించామన్నారు. విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం, విజ్ఞానము పెంపొందించుకోవడానికి వినియోగించుకున్నా రన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సన్‌రైజర్స్ పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, రిటైర్డ్ గ్రంథాలయ అధికారి పురుషోత్తముడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు

- వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్, పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త



బహుమతులను అందజేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి కె.జయరాం ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల మగింపు కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యం.పి.డి.ఓ బాలకృష్ణుడు, హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యారులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమని ప్రతి గ్రామంలో దేవాలయం, విద్యాలయం, ఎంత ప్రముఖ్యమో గ్రంథాలయం కూడ అంతే ప్రాముఖ్యం మని పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి అని అన్నారు. కస్తూరిబా స్కూలు ప్రిన్సిపాల్ సువర్ణ మాట్లాడుతూ.. పుస్తక పఠనం వల్ల ఉపయోగాలు ఎన్నో న్నాయని కావున ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను వినియోగించుకోవాలని సూచించారు. రిటైర్డు ఉపాధ్యాయుడు రంగారెడ్డి మాట్లాడుతూ.. సెల్ ఫోన్ల వినియోగంతో యువత చెడుమార్గాల వైపు ఆకర్షితులౌతున్నారని ఇది ఏమాత్రం మంచిది కాదని అవసరాన్నిబట్టి వినియోగం మంచిదని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో శ్రీనివాసులు, నరసింహులు, నారాయణ స్వామి, నాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపికలో పేరూరు గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

రామగిరి, నవంబర్ 20 ప్రభాతవార్త



క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

శ్రీ సత్య సాయి అనంతపురం జిల్లా స్కూల్ గేమ్స్ వివిధ స్థాయిలలో మండల, డివిజన్, జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి మరియు జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. అండర్-14 వాలీబాల్ జి.శ్రీకాంత్, కబడ్డీ ఎం.అశోక్, అండర్-17 జూడో కె.అభి, హెచ్.కార్తిక్ రాష్ట్రస్థాయికి ఎంపికకావడం జరిగింది. ఇటీవల కాకినాడ డిఎస్ఎఅకాడమీలో నిర్వహించిన అండర్-17 జూడో పోటీలలో సత్తా చాటి అభి వెండి పతకం, కార్తీక్ బంగారుపతకం కైవసంచేసుకొని జాతీయస్థాయికి ఎంపిక కావడం జరిగిందని వ్యాయామ ఉపాధ్యాయురాలు చంద్రకళ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రిన్సిపల్ వై.రమేష్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

